@నల్గొండ జిల్లా కేంద్రం నల్గొండ,రంగారెడ్డి పాలశీతలీకరణ కేంద్రం నుండి

• అడవులు లేక నల్గొండ ప్రమాదపుటంచున ఉన్నది

• గ్రీన్ చాలెంజ్ ను చాలెంజ్ గా తీసుకోవాలి

• ప్రజలకు మంత్రి జగదీష్ రెడ్డి పిలుపు

• పర్యవరణ పరిరక్షణ బాద్యత సమాజనిదే

• మీరు నాటిన మొక్కతోటే మీ పిల్లల ఉజ్వల భవిష్యత్

• హరితహారం ప్రారంబోత్సవ సభలో మంత్రి జగదీష్ రెడ్డి

• నల్గొండ పాలకేంద్రంలో మొక్కలు నాటిన మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్న యం పీ గుత్తా

గ్రీన్ చాలెంజ్ ను  సమజంలొని ప్రతి ఒక్కరు చాలెంజ్ గా తీసుకోగలిగితే ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన హరితహారానికి సార్ధకత చేకూరుతుందని రాష్ట్ర విద్యుత్ మరియు యస్ సి అభివృద్ధి శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

రేపటి తరానికి ఉజ్వల భవిష్యత్ నందించేందుకు గాను ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన హరితహారానికి అద్బుతమైన స్పందన వస్తుందని అది మరింత పెరగగలిగినప్పుడే అడవుల పెంపకం సులబతరమౌతుందన్నారు.
నాల్గవ విడత హరితహారంలో బాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో మంత్రి జగదీష్ రెడ్డి మొక్కలు నాటి హరితహారాన్ని ప్రారంబించారు.
అడవులు లేక నల్గొండ జిల్లా ప్రమాదపుటంచున ఉన్నదని అటువంటి పరిస్తితులను అధిగమించేందుకు గాను మొక్కలు నాటడం తప్పని సరి అని ఆయన పేర్కొన్నారు
ఇప్పుడు మీరు నాటిన మొక్కతోటే రేపటి మీ పిల్లల భవితవ్యం ఆదారపడి ఉందన్న వాస్తవాన్ని విస్మరించరాదని ఆయన ఉద్బోదించారు.
నాలుగవ విడత హరితహారంలో రెండు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టామని దీనిని విజయవంతం చెయ్యడంలో యావత్ సమాజం భాగస్వామ్యం కావాలని మంత్రి జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు.
ప్రధానంగా విశాలంగా ఉన్న పాటశాలలో మొక్కలు నాటడం ద్వార విద్యార్ధులకు మొక్కల పెంపకం పై అవగాహన కల్పించి నట్లౌతుందన్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో నల్గొండ లోకసభ సభ్యులు గుత్తా సుఖేందర్ రెడ్డి ,రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి,శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్,వేముల వీరేశం,,భాస్కర్ రావు,నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సమాఖ్య అద్యక్ష్యుడు గుట్ట జితేందర్ రెడ్డి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖా కోఅర్డినేటర్ మేల్ శరణ్యా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఉప్పల్ గౌరవ్,డి.యఫ్.ఓ శాంతారాం తదితరులు పాల్గొన్నారు .

- Kanchanapally Ramesh Babu